## క్లుప్తంగా

### క్షీరాభిషేకం



**పరకాల :** మేడే సందర్భంగా పారిశుధ్య కార్మికుల వేతనాన్ని పెంచుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో పట్టణంలోని మున్సిపల్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తొలుత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు మంద మహేష్, కిషోర్, సతీష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### గౌతమ బుద్ధుడి చిత్రపటానికి నివాళి



**శాయంపేట :** బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని పత్తిపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ఆ సంఘం అధ్యక్షుడు కొంగరి విజయ్ పంచశీల జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సుమన్, కల్యాణ్, కుమార్, మనోహర్, తరుణ్, వికాస్, కన్నా, మిథున్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

### కంచె ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు



**నడికూడ :** కౌకొండ గ్రామ శివారులోని తన రెండున్నర ఎకరాల భూమికి తాను ఏర్పాటు చేసుకున్న కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గుండెబోయిన రమేష్ శుక్రవారం దామెర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాను సదరు భూమిలో పంట రక్షణ కోసం రూ.1.50 లక్షల వ్యయంతో ఐదు రోజుల క్రితం సిమెంట్ స్తంభాలతో కంచె ఏర్పాటు చేసుకున్నట్టు తెలిపారు. కొందరి మీద అనుమానం ఉందంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

### పరామర్శ



**ఐనవోలు :** మండల కేంద్రానికి చెందిన తెలంగాణ గౌడ సంఘం నాయకుడు మదూరి రాజు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నకరకంటి మోహన్ శుక్రవారం పరామర్శించారు. తొలుత రాజు మృతదేహానికి మోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వెలిబుచ్చారు. మోహన్ వెంట కోట నర్సయ్య, మాజీ ఎంపీటీసీ బొల్లేపల్లి మధు గౌడ్, జిల్లా నాయకులు తండా వెంకన్న, పట్నాపురం ఎల్లాగౌడ్ ఉన్నారు.

### కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**ఎల్కతుర్తి :** సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్‌లో తలపెట్టిన రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బహిరంగ సభకు ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల నుంచి ఆ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు గొడిశాల సమ్మయ్యగౌడ్, మారుపాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో నాయకులు గొల్లె మహేందర్, తంగెడ మహేందర్, గుండా ప్రతాప్‌రెడ్డి, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎల్తూరి స్వామి, పైండ్ల తిరుపతిరెడ్డి, సాతూరి చంద్రమౌళి, సర్పంచ్ అంబాల వసంత, ప్రతాప్ తదితరులున్నారు.

### 'జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి'

**నయీంనగర్:** ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు గ్రేటర్ వరంగ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య వినతిపత్రం ఇచ్చారు. ఇళ్ల స్థలాల విషయంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కలిసి చర్చించి పరిష్కారం చూపాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మస్కపురి సుధాకర్, సుభాష్, బి.దయాసాగర్, తదితరులున్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

**ఐనవోలు :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అర్చకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీలక్ష్మీనర్సింహస్వామి జన్మ నక్షత్రం (స్వాతి) సందర్భంగా ధ్రువ మూర్తులకు(మూలవరులకు) పంచామృతాలు, పలు రకాల పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యహోమం, బలిహరణం, సదస్యం నిర్వహించి తీర్థ ప్రసాద గోష్టి చేపట్టారు. రాత్రి ఒకే వేదికపై శ్రీలక్ష్మీనర్సింహస్వామి-శ్రీపద్మావతి అలమేల్ మంగ సమేత వేంకటేశ్వరస్వామి, శ్రీ గోదాకృష్ణులు, శ్రీ సీతారామచంద్ర స్వామి తిరుకల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా జరిపించారు. పురవీధుల్లో రాత్రి స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. ఆత్మకూరు వంశస్తులు ఉత్సవ, ధ్రువ అమ్మవార్లకు సుమారు రూ.5.21 లక్షల విలువైన బంగారు మంగళసూత్రాలను సమర్పించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తల్లిదండ్రులు లక్ష్మీ-శ్రీనివాస్ జ్ఞాపకార్థం మూడ్రోజులపాటు మహాన్నదానం చేశారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు జయకృష్ణమాచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, కమిటీ సభ్యులు తాడెం మోహన్, కాటబోయిన కుమారస్వామి, నిమ్మాని వేంకటేశ్వర్‌రావు, అరూరి వకుళ, సర్పంచ్ కంజర్ల రమేష్, ఎంపీటీసీ తాటికాయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వయంభూ విగ్రహానికి అభిషేకం చేస్తున్న అర్చకుడు



గర్భాలయంలో అభిషేకం చేస్తున్న అర్చకుడు

## గజవాహనంపై మత్స్యగిరీశుడి ఊరేగింపు

**శాయంపేట :** తిరు కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన గజవాహనంపై శుక్రవారం పురవీధుల మీదుగా ఊరేగించారు. స్వామి వారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఉత్సవ విగ్రహాలను డీజే సౌండ్స్, డప్పు చప్పుళ్ల నడుమ మచ్చర్లయ్య గుట్టపై ఉన్న ఆలయం వద్దకు తీసుకెళ్లి ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శనం చేయించారు. గుట్ట వద్ద రాత్రివేళల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ విద్యుత్, ఇతర సౌకర్యాలు కల్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, గ్రామపెద్దలు జిన్న ప్రతాప్‌సేనారెడ్డి, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, నాయకులు చింతల భాస్కర్, చిందం రవి, సామల రవీందర్, పరమేశ్వర్, సాంబయ్య, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



స్వామివారిని ఆలయంలోకి తీసుకెళ్తున్న అర్చకులు

## పోచమ్మతల్లికి బోనాలు



**ఎల్కతుర్తి :** మండలంలోని కోతులనడుమ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలు శుక్రవారం కనుల పండువగా జరిగాయి. గ్రామ మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకొని డప్పుచప్పుళ్ళ నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. పిల్లా పాపలు, కుటుంబాలను సల్లంగ చూడాలని కోరుకున్నారు. మూడ్రోజులుగా చేపట్టిన భూలక్ష్మీ, మహాలక్ష్మీ సహిత గ్రామశిల బొడ్రాయి వేడుకల ముగింపు సందర్భంగా అమ్మవారికి బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయినపల్లి రజిత దేవేందర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ రమ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## 'తరుగు పేరుతో మిల్లర్ల మోసం'

**నడికూడ :** తరుగు పేరుతో మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి తెలిపారు. మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. అలాగే రైతులతో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో వెంకట్రాంరెడ్డి మాట్లాడారు. కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండగా బార్దాన్ లేకపోవడంతో ధాన్యాన్ని ఆరబెట్టే పరిస్థితి రైతులకు లేదని చెప్పారు. ఐకేపీ సెంటర్ ప్రారంభించినా ఇప్పటివరకు కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయడంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో బార్దాన్, తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, నాయకులు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, బొమ్మకంటి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న వెంకట్రాంరెడ్డి

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**ఎల్కతుర్తి :** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే పంట ఉత్పత్తులకు మద్దతు ధర లభిస్తుందని మాణిక్యాపూర్, గాంధీనగర్ గ్రామాల సర్పంచ్‌లు రవీందర్, తులసమ్మ తెలిపారు. సుస్థిర వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యాపూర్‌లో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించొద్దని సూచించారు. దళారులను ఆశ్రయిస్తే మోసపోతారని తెలిపారు. సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని సూచించారు. తద్వారా మద్దతు ధర పొందవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శేఖర్, ఉపాధ్యక్షుడు సారయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి సాగర్, కేవీకే సమన్వయకర్త సతీష్, సూపర్‌వైజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు

## వేడుకగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన

**ఎల్కతుర్తి :** మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలోని శివలింగ మార్కండేయస్వామి ఆలయంలో మూడ్రోజుల క్రితం చేపట్టిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం వేడుకగా శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా శుక్రవారం నిత్యహోమము, ద్వార తోరణపూజ, మూలమంత్ర హవనములు, నవగ్రహ దేవతల యంత్ర ప్రతిష్ఠ, తదుపరి విగ్రహ ప్రతిష్ఠ, గ్రామబలి, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ, నవగ్రహ దేవతలకు ప్రథమ ఆరాధన, మహదాశీర్వచనము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం చేశారు. బీజేపీ నేత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు బంగ్లా మొగిలి, అధ్యక్షుడు బొక్క వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు చిదురాల వెంకటేష్, గణేష్, ప్రధాన కార్యదర్శి చిదురాల శ్రీనివాస్, సభ్యులు రామ్మోహన్, ప్రసాద్, యాదగిరి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

## దళితులకు పట్టాలివ్వించండి



**శాయంపేట :** 1983లో నాటి ప్రభుత్వం పంచిన భూమికి సంబంధించి సదరు దళితులకు పట్టాలిప్పించాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. సుమారు 40 ఏళ్ల క్రితం నాటి ప్రభుత్వం సర్వే నెంబర్ 696, 699ల్లోని సుమారు 30 ఎకరాల భూమిని 80 మంది పేద దళితులకు పంపిణీ చేసి పట్టాలివ్వడాన్ని విస్మరించిందని తెలిపారు. నాటి నుంచి సదరు భూముల్లో సాగు చేసుకుంటున్నా రైతులకు రైతు బంధు, ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సదరు దళితులకు వెంటనే పట్టాలిప్పించి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు బొట్ల కుమార్, నాయకులు మామిడి రాజు, శ్రీనివాస్, భిక్షపతి, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణే బీఆర్ఎస్ ధ్యేయం

**ధర్మసాగర్ (వేలేరు) :** అంధత్వ నివారణే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మల్లికుదుర్ల సర్పంచ్ గోదల రాజిరెడ్డి తెలిపారు. మండలంలోని ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని చెప్పారు. 18 ఏళ్లకుపైబడ్డ ప్రతిఒక్కరూ కళ్ల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కేంద్రాల్లో ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి కళ్లద్దాలు అందిస్తారని, శస్త్రచికిత్స కూడా చేయిస్తారని తెలిపారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు శిబిరాలతో తక్షణ పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్నె వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గోవింద సురేష్, ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్, ఏఎన్ఎం లత, ఆశావర్కర్లు పద్మ, రజిత, కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజిరెడ్డి

## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**ఆత్మకూరు :** మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం బ్రహ్మోత్సవాలు నాగవెల్లితో ముగిశాయి. అలయం వద్ద బండ్లు తిరిగాయి. జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేద పండితులు నర్సింహాచార్యులు, మాధవమూర్తి వేదమంత్రోచ్చారణల నడుమ పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నాగవెల్లి మహోత్సవాన్ని కనుల పండువగా చేశారు. వేడుకకు ఉమ్మడి జిల్లాలోని భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని రుక్మిణి సత్యభామలకు పండ్లు, పూలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. దాతలు పర్వతగిరి రాజు, పాదిల రాజు, ఉప్పుల రాజ్‌కుమార్, కాసర్ల రాజు అన్నదానం నిర్వహించారు.



ఆలయంలో ఉత్సవ మూర్తుల విగ్రహాలు

## గోశాల ఆధ్వర్యంలో దూడల పంపిణీ

**ధర్మసాగర్ (వేలేరు):** మండలంలోని కమ్మరిపేట గ్రామంలో రైతులకు శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా శుక్రవారం లేగదూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోరక్ష సమితి కొమ్రంభీమ్ జిల్లా అధ్యక్షుడు, ఆఫీస్ సూపరింటెండెంట్ దుర్గం రాజా మాట్లాడారు. మహేష్ అగర్వాల్ అనేక చోట్ల పశువుల రక్షణ పట్ల చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని తెలిపారు. రైతులు గోవులను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంగోతు సంపత్, రవి, రమేష్, సోమల, గోశాల అధ్యక్షుడు దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



దూడలను పంపిణీ చేస్తున్న గోశాల ప్రతినిధులు

## పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెంపు

**శాయంపేట :** పచ్చిరొట్ట ఎరువుల వినియోగంతో భూసారం పెరుగుతుందని మారి స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ ఫెసిలిటేటర్ కల్పన తెలిపారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నవధాన్యాలతో పచ్చిరొట్ట ఎరువు తయారు చేసుకోవటం ద్వారా సేంద్రియ కర్బనం పెరిగి నేలలు చౌడు బారకుండా కాపాడుకోవడంతోపాటు భూసారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. రైతులు పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులను వినియోగించి అధిక దిగుబడి సాధించి లాభాలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సురేందర్, రాజయ్య, రమేష్, మొగిళి, సునీత, నాగరాజు, మహేష్, భాస్కర్, పున్నం సురేష్, సాంబయ్య, రామన్న, రాంమూర్తి, సంతోష్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్పన

## ప్రతిపక్ష పార్టీల నాయకుల ముందస్తు అరెస్ట్



పరకాల : పోలీసుల అదుపులో ఉన్న నాయకులు



ఐనవోలులో..



ధర్మసాగర్‌లో..



ఎల్కతుర్తిలో..



కమలాపూర్‌లో..

**పరకాల :** రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటన, సభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి సహా పలువురు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

**ఎల్కతుర్తి :** మండలానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిని మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు పరామర్శించి సంఘీభావం తెలిపారు.

**ధర్మసాగర్ :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు జాలిగపు దుర్గయ్య, వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడు టేకుమట్ల విష్ణు, మండల యువజన నాయకుడు కొట్టె అనిల్‌కుమార్, బీజేపీ నాయకులు శ్రీరాముల విజయ్, మిరాల అశోక్, వక్కల భరత్, ముంజ మహేందర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.

**ఐనవోలు :** మండలానికి చెందిన బీజేపీ జిల్లా కోశాధికారి బొళ్లపెల్లి మహేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు దండు కిషన్, పీఏసీఎస్ డైరెక్టర్ శాగంటి అశోక్, బీజేవైఎం జిల్లా నాయకుడు దోపతి రాకేశ్‌రెడ్డి, శాగంటి వేంకటేశ్వర్లు, మండల నాయకుడు గోనె రమణ, చాట్ల రాకేశ్, మురళి, వెంకన్నలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్‌రావు నాయకుల అరెస్టును ఖండించారు.

**కమలాపూర్ :** పోలీసులు కాంగ్రెస్, బీజేపీ మండల అధ్యక్షులు గుండపు చరణ్‌పటేల్, కట్కూరి అశోక్ రెడ్డి, బీఎస్పీ రాష్ట్ర గౌడ కోఆర్డినేషన్ సభ్యుడు పల్లె ప్రశాంత్, కాంగ్రెస్, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులు కొండపాక మనీష్, బోయిని హనుమాన్ ప్రసాద్, పోడేటి భిక్షపతి, చిలువేరు సంపత్, నద్దునూరి కిరణ్, నద్దునూరి ప్రసాద్, పొరండ్ల వెంకటేష్, శనిగరపు వంశీ, అంకిల్ల రాజు, తుమ్మ శోభన్ బాబు, పుల్ల శోభన్, నాసని రాజు, మాచర్ల రాంబాబు, బండి కోటేశ్వర్, జెట్టి సారంగపాణి, అంగిరిక కార్తీక్, పుస్కూరి రాంబాబు ఉన్నారు.

## సోషల్ మీడియా కార్యాలయ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

**హసన్‌పర్తి:** వర్ధన్నపేట నియోజకవర్గంలో సోషల్ మీడియా కార్యాలయం ఏర్పాటుకు మంత్రి కల్వకుట్ల తారకరామారావు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట నియోజకవర్గంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాకతీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ కప్ క్రికెట్ పోటీల విజేతలకు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా షీల్డ్‌లు అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మధు తండా జట్టు (విన్నర్), జయగిరి జట్టు (రన్నర్), వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 7వ డివిజన్ (విన్నర్), 47వ డివిజన్ (రన్నర్)గా నిలిచాయి. కిట్స్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విజేతలకు మంత్రి కేటీఆర్ షీల్డ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అరూరి విశాల్ విజ్ఞప్తి మేరకు సోషల్ మీడియా కార్యాలయానికి అనుమతి ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, శ్రీనివాస్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కార్పొరేటర్లు సునీల్, షీబారాణి, రజిత, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, పావుశెట్టి శ్రీధర్, వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, రాజేశ్వర్‌రావు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ అంచూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కారల్‌మార్క్స్ జయంతి వేడుకలు

**ఖిలా వరంగల్:** వరంగల్ శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో కారల్‌మార్క్స్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శరత్ అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి హాజరై మాట్లాడారు. కారల్‌మార్క్స్‌ను కష్టజీవుల విముక్తి ప్రదాతగా అభివర్ణించారు. కారల్‌మార్క్స్ జీవితాన్ని ప్రతీఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది మేధావులు, కార్మిక సంఘాల నాయకులు, కళాకారులు, రాజకీయ పార్టీల నాయకులు మార్క్స్ సిద్ధాంతాలను అనుసరిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. కార్యక్రమంలో సంగి ఎలేందర్, రాజేందర్, మహేష్, అక్రమ్, రాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పఠనం

**హన్మకొండ చౌరస్తా:** హనుమకొండలోని కాంగ్రెస్ భవన్‌లో హనుమాన్ మాలధారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు హనుమాన్ చాలీసాను శుక్రవారం పఠించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. బీజేపీ.. ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రేపు తెలంగాణ భరోసా సభ

**నయీంనగర్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సారథ్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో జరగనున్న తెలంగాణ భరోసా సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, యూపీ మాజీ ముఖ్యమంత్రి మాయవతి హాజరుకానున్నారని తెలిపారు. అంబేడ్కర్ ఆలోచన ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి తెలంగాణకు అనుకూలంగా 36 మంది బీఎస్పీ ఎంపీలతో లిఖితపూర్వకంగా పార్లమెంట్‌లో ప్రణబ్‌ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చిన మొట్టమొదటి జాతీయ పార్టీ బీఎస్పీ అని వివరించారు. కార్యక్రమంలో నాయకులు బొల్లంపల్లి సారయ్య, సుజాత, పసుల వినయ్, శ్రీనివాస్, రాజ్, రవిందర్, మోనిక తదితరులు పాల్గొన్నారు.



సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

## 27, 28వ తేదీల్లో విద్యార్థుల మహాసభ

**నయీంనగర్:** విద్యారంగంలో కాషాయీకరణ, వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ మే 27, 28 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత విశ్వవిద్యాలయాల విద్యార్థుల మహాసభను జయప్రదం చేయాలని నిర్వహణ కమిటీ నాయకులు సునీల్, గణేష్, అవినాష్, జైసింగ్ రాథోడ్ కోరారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చ, కార్యాచరణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో శివకుమార్, అనిల్, వినోద్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.